






కొండాకోనల్లో.. మయూర విహారం

క్లిక్.. క్లిక్..

కమ్ముకున్న మబ్బులు, చిరు జల్లులతో ఆహ్లాదకర వాతావరణం ఏర్పడింది. పచ్చదనం సంతరించుకున్న ప్రకృతి అందాలకు పరవశించిన మయూరాలు కొండా కోనల్లో, పంట పొలాల్లో ఆనంద విహారం చేస్తున్నాయి. వనపర్తి మండలం అచ్యుతాపురం శివారు ప్రాంతంలో నెమళ్లు సందడి చేస్తున్నాయి. ఈ దృశ్యాలను గురువారం 'ఆంధ్రజ్యోతి' కెమెరాలో బంధించింది.

- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, వనపర్తి (ఆంధ్రజ్యోతి)



ప్రకృతి ఒడిలో.. పెళ్లిపందిరి



- డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు వేదిక కానున్న సోమశిల
- కృష్ణానది తీరాన పెళ్లిళ్లు, శుభకార్యాలకు అవకాశం
- ఆధునిక, విలాసవంతమైన భవనాల నిర్మాణం
- కొత్త అందాలను సంతరించుకోనున్న పర్యాటక కేంద్రం



సోమశిల గ్రామంలోని లలితాంబిక సోమేశ్వర ఆలయం

పచ్చని ప్రకృతి నడుమ, గలగల పారే కృష్ణానది తీరాన మంగళ వాయిద్యాలు మోగనున్నాయి. కొత్త జంటలు ఏడడుగులు నడిచి వివాహ బంధంతో ఏకం కానున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రఖ్యాత పర్యాటక కేంద్రం సోమశిల పెళ్లిళ్లు, శుభకార్యాలకు వేదిక కానున్నది. అందుకోసం డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు పర్యాటక శాఖ రాష్ట్రంలో నాలుగు పర్యాటక కేంద్రాలను గుర్తించింది. అందులో సోమశిల క్షేత్రాన్ని కూడా చేర్చింది.

- కొల్లాపూర్ (ఆంధ్రజ్యోతి)

6



సోమశిల వద్ద కృష్ణానది సోయగాలు

రైల్వే బ్రిడ్జి వద్ద మొసలి సంచారం

నారాయణపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట జిల్లాలోని కృష్ణా గ్రామంలో రైల్వే బ్రిడ్జి వద్ద మొసలి సంచరిస్తుండగా గురువారం స్థానికులకు కన్పించింది. కృష్ణానది ఘాట్ సమీపంలో ఓ బండరాయిపై మొసలిని చూసిన పలువురు భయాందోళన చెందారు.

కాగా, ఘాట్‌లో స్నానాలు ఆచరించే భక్తులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



కృష్ణానది రైల్వే బ్రిడ్జి వద్ద బండరాయిపై ఉన్న మొసలి

జానంపేటలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల

- భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన అధికారులు

6

మరింత వేగంగా పోస్టల్ సేవలు

- మహబూబ్‌నగర్ డివిజన్ పోస్టల్ పర్యవేక్షకురాలు విజయజ్యోతి

6

నల్లకుంట చెరువులో అక్రమ కట్టడాల తొలగింపు



ఎక్స్‌కవేటర్ సాయంతో కట్టడాలను తొలగిస్తున్న అధికారులు

6

పాఠ్య పుస్తకాలు వచ్చేశాయ్..

- ఇంకా రాని సెకండ్ ఇయర్ పుస్తకాలు

నారాయణపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు ఫస్ట్ ఇయర్ పాఠ్యపుస్తకాలు వచ్చాయి. అయితే, ఇంకా సెకండ్ ఇయర్ పాఠ్యపుస్తకాలు రావాల్సి ఉన్నాయి. ఇంటర్ బోర్డు అకాడమీ నుంచి ఫస్ట్ ఇయర్ పాఠ్యపుస్తకాలు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు నేరుగా సరఫరా చేశారు. ఇంటర్ విద్యను బలోపేతం చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ప్రవేశాల సంఖ్య పెంచడమే లక్ష్యంగా ఇంటర్ జిల్లా నోడల్ అధికారి సుదర్శన్‌రావు ఆధ్వర్యంలో లెక్చరర్లు విద్యార్థుల వేటలో పడ్డారు. ఇంటింటికీ తిరుగుతూ అడ్మిషన్ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

ప్రభుత్వ కాలేజీల్లో అన్నిఅర్హతలున్న అధ్యాపకులతో మెరుగైన విద్యాబోధన ఉంటుందని , తమ కాలేజీల్లో గత ఏడాది ఇంటర్‌లో సాధించిన ఉత్తీర్ణత శాతం వివరాలు కరపత్రాలతో విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. విద్యార్థుల అడ్మిషన్ పెంచేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా పది ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. ఇందులో రెండు కాలేజీలు ఈసారి గుండుమాల్, కొత్తపల్లి మండలానికి సంబంధించి భూనీడ్ ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రారంభించారు. ఇప్పటి వరకు పది ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 2,615 మంది అడ్మిషన్స్ పొందారు. ఈ నెలాఖరు వరకు అడ్మిషన్ గడువును సైతం ప్రభుత్వం రెండో విడతగా పెంచింది.



జిల్లాకు వచ్చిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ పాఠ్యపుస్తకాలు

11,796 ఫస్ట్ ఇయర్ పాఠ్యపుస్తకాలు

జిల్లాలో ఫస్ట్ ఇయర్‌కు సంబంధించి వచ్చిన పాఠ్యపుస్తకాల వివరాలిలా ఉన్నాయి. కోస్గి ప్రభుత్వ జూనియర్ కాలేజీకి 1403 పాఠ్యపుస్తకాలు, నారాయణపేటకి 1812, ఊట్కూర్‌కి 399, దామరగిద్దకి 608, ధన్వాడకి 925, మక్తల్‌కి 1174, మాగనూర్‌కి 784, మద్దూర్‌కి 819, కొత్తపల్లికి 1936, గుండుమాల్‌కి 1936 పాఠ్యపుస్తకాలు వచ్చాయి. జిల్లా వ్యాప్తంగా పది ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు 11,796 పాఠ్యపుస్తకాలు ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థుల కోసం వచ్చాయి.

ఆలయ భూములను పరిశీలించిన లోకాయుక్త



జడ్చర్లలో వేంకటేశ్వరస్వామి దేవాలయ భూములను పరిశీలిస్తున్న లోకాయుక్త డీఎస్పీ విద్యాసాగర్

జడ్చర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జడ్చర్ల పట్టణంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయ భూములను గురువారం లోకాయుక్త డీఎస్పీ విద్యాసాగర్ పరిశీలించారు. దేవాలయ భూములు ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంకటేశ్వరస్వామి దేవాలయ భూముల లావాదేవీలు నిర్వహించకూడదన్న నిబంధనను పాటించాలని సూచించారు. పూర్తి నివేదికను లోకాయుక్తకు సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల తహసీల్దార్ నర్సింగ్‌రావు, మునిసిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ వేదేశ్వర్‌రెడ్డి, దేవాదాయ ఇన్‌స్పెక్టర్ వీణ, జడ్చర్ల సీఐ కమలాకర్, ఫిర్యాదుదారులు అనిల్, సత్తయ్య ఉన్నారు.

ఉన్నత విద్య బలోపేతానికి నివేదిక

- రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, ఐఏఎస్

పాలమూరు యూనివర్సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్య బలోపేతం కోసం ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తెలంగాణ విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఐఏఎస్ అన్నారు. గురువారం పీయూలోని ఫార్మసీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. విద్యావ్యవస్థలోని సమస్యలను విద్యార్థుల నుంచి, వివిధ సంఘాల నాయకుల నుంచి ప్రజాభిప్రాయాలను సేకరించి ఒక సమగ్ర నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి సమర్పిస్తామని అన్నారు. కేజీ టు పీజీ విద్యలో గల సమూల మార్పులకై అధ్యయనం చేస్తున్నామన్నారు. యూనివర్సిటీ స్థాయిలో ఉన్న వివిధ సమస్యలపై ప్రత్యేకంగా విద్యార్థుల నుంచి, మేధవుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నామని అన్నారు. విద్యా రంగంలో వెనుకబడిన గట్టు మండలాన్ని ఆధారంగా చేసుకుని పీయూని సందర్శించామని, త్వరలో మరిన్ని యూనివర్సిటీలను సందర్శించి నివేదిక తయారు చేస్తామని అన్నారు. అనంతరం పీయూ వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ సిలబస్ రూపకల్పన మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉందా లేదా అని, చాలా మంది విద్యార్థులు మంచి మార్కులు పాస్ అయినప్పటికీ జీవితంలో స్థిరపడటం లేదన్నారు. సమాజ అవసరాల కొరకు సిలబస్ రూపకల్పన జరగాలని అన్నారు. విద్యా కమిష న్ సభ్యులు యూనివర్సిటీలో సమస్యలను చ ర్చించి ఒక నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి అందజేసి పరిష్కారంలో సహకరించాని అన్నారు. అనంతరం అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థులు, వివిధ సంఘాల నాయకుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. కాలేజీలో, హాస్టల్లో గదుల కొరత ఉందని, భోజన నాణ్యత మరింత పెంచాలన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పూస రమేష్ బాబు, ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వరయ్య, చారకొండ వెంకటేష్, జ్యోత్స్న శివారెడ్డి, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేశాడని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ మునిసిపాలిటీ పరిధిలో ఎదిరలో దొడ్డికొమరయ్య విగ్రహాన్ని కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. దొడ్డికొమరయ్య స్ఫూర్తితో గ్రామా ల్లో ప్రజలు వెట్టిచాకిరి విముక్తి కోసం ఉద్యమబాట పట్టారన్నారు. అనంతరం రూ.50 లక్షలతో నిర్మించనున్న కురుమ సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, క్యామ మల్లేష్, మాజీ మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, హన్మంతు, శ్రీశైలం, జేపీఆర్, కోస్గి శివప్రసాద్, చర్ల శ్రీనివాసులు, రాములు, బుచ్చన్న, కర్నె కృష్ణయ్య, గ్యాస్ అంజి, కుర్వ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.నర్సింహులు, సంయుక్త కార్యదర్శి ఎల్లయ్య, మాజీ కౌన్సిలర్లు యాదమ్మ, శివశంకర్ పాల్గొన్నారు.

కులవృత్తులు బాగుపడితేనే అభివృద్ధి: మాజీ మంత్రి

కులవృత్తులు బాగుపడితేనే కులాలకు చెందిన వారు అభివృద్ధి అవుతారని మాజీ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం ఎదిరలో దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణకు హాజరై మాట్లాడారు. వృత్తి మనదే కాని అభివృద్ధి చెందకపోతే ఉపయోగం లేదన్నారు. నేటి ప్రభుత్వం కురుమలు అభివృద్ధికి సహకారం ఈరోజు కాకపోయినా రేపు అయినా చేస్తుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వస్తేనే అందరికి మేలు జరుగుతుందన్నారు. గతంలో మేమిచ్చిన ఎకరం భూమి, నేడు భవన నిర్మాణం చేసుకోవాలన్నారు. దొడ్డికొమరయ్య, ఐలమ్మ, పండుగ సాయన్నను స్ఫూర్తిగా తీసుకుని అభివృద్ధి చేయాలన్నారు.

విద్యార్థుల చదువు దేశానికి వెలుగు

- ఎంపీ డీకే అరుణ



కేజీబీవీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

కోయిలకొండ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల చదువు దేశానికి వెలుగులు తీసుకవస్తుందని ఎంపీ డీకే అరుణ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండ మండల కేంద్రంలో రూ. 2కోట్ల 30 లక్షలతో నిర్మించిన కేజీబీవీ భవనాన్ని గురువారం స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా పాఠశాల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. చిట్టెం పర్ణికారెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ తరహాలో ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించి విద్యను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఈఈ రాంచంద్రం, డిప్యూటీ ఈఈ రాము, ఎంపీడీవో కాళప్ప, ఎంఈవో వెంకటేష్, ఎస్‌వో హారిక, మాజీ జడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు రవీందర్, విద్యాసాగర్‌గౌడ్, సత్యపాల్‌రెడ్డి, కృష్ణయ్యయాదవ్, రాజునాయక్, జగన్‌గౌడ్, రవినాయక్, శేఖర్, విక్రమ్‌తేజగౌడ్, రామస్వామి, నాగరాజు, గౌస్, శ్రీనుయాదవ్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసులో బాధితులకు నష్టపరిహారం అందించాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేటటౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం త్వరగా అందించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులను పోలీస్ అధికారులు సీరియస్‌గా తీసుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ నెల చివరి సోమవారం గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కాగా ఇంత వరకు ముందు సమావేశంలో డీఎస్పీ నల్లపు లింగయ్య 2023 నుంచి 2025 వరకు జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసుల వివరాలను వెల్లడించారు. షెడ్యూల్ కులాలు, తెగల అభివృద్ధి శాఖ అధికారి ఉమాపతి మాట్లాడారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయచంద్రమోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుదాకర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఖలీల్, డీపీవో బిక్షపతి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జనార్దన్, మునిసిపల్ కమిషనర్ భోగేశ్వర్లు, స్థానిక తహసీల్దార్ అమరేంద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...

ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.

మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259

నాగర్‌కర్నూల్ : 9985410905

వనపర్తి : 9985403242

గద్వాల : 9985403238

నారాయణపేట : 9985411463

మరిన్ని వివరాలకు సంప్రదించండి

9985411365

అనంతగిరి అడవుల్లో యువకుడి ఆత్మహత్య


రమేష్ (ఫైల్)

వనపర్తి, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి అడవుల్లో వనపర్తి జిల్లాకు చెందిన యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గోపాల్‌పేట మండలం ఏదుట్ల గ్రామానికి చెందిన నరసింహకు పెద్ద కుమారుడు రమేష్, చిన్న కుమారుడు చంద్రశేఖర్ ఉన్నారు. వీరు హైదరాబాద్‌లోనే నివాసం ఉంటున్నారు. పెద్ద కుమారుడు రమేష్ కాంట్రాక్టర్‌గా పని చేస్తున్నాడు. ఇతనికి నాలుగేళ్ల క్రితం వివాహం కాగా, ఐదు నెలల కుమార్తె ఉంది. ఇటీవలే భూభారతిలో సర్వేయర్ల కోసం నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత పొంది ప్రస్తుతం హైదరాబాద్‌లోనే శిక్షణ తీసుకుంటున్నాడు. జూన్ 29వ తేదీన ఆదివారం ఇంటి నుంచి బయటికి వెళ్లిన రమేష్ రాత్రి వరకు తిరిగి రాలేదు. రాత్రి పది గంటల సమయంలో ఇంటి నుంచి ఫోన్ చేయగా వస్తున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి రాలేదు. మరుసటి రోజు నుంచి అతని ఫోన్ క లవలేదు. మంగళవారం వరకు ఇంటికి రాకపోయే సరికి కుటుంబ సభ్యు లు హైదరాబాద్‌లోని గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు అతని ఫోన్ లోకేషన్‌ను చూడగా వికారాబాద్‌లోని అనంతగిరి అడవుల్లో చూయించింది. వెంటనే వికారాబాద్ పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు అడవుల్లోకి వెళ్లారు. అక్కడ ఓ చెట్టుకు ఉరి వేసుకుని రమేష్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు మృతదేహాన్ని వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడంతో గురువారం స్వగ్రామమైన ఏదుట్ల గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. రమేష్‌కు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవ ని, అతను ఆత్మహత్య చేసుకోవడానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉందని గ్రామస్థులు చెబుతున్నారు.

వివాహేతర సంబంధం తట్టుకోలేకే..

▸ తండ్రి, కుమారుడు కలిసి హత్య

▸ వీడిన మహిళ అనుమానాస్పద మృతి కేసు

అయిజ టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో ఈ నెల 1వ తేదీన అనుమానాస్పదవంగా మృతి చెందిన వడ్ల సరోజ (40) కేసును పోలీసులు ఛేదించారు. గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి డీఎస్పీ మొగులయ్య, శాంతినగర్ సీఐ టాటాబాబు, అయిజ ఎస్‌ఐ శ్రీనివాసరావుతో కలిసి వివరాలను వెల్లడించారు. ధరూరు మండల కేంద్రానికి చెందిన వడ్ల రాము అలియాస్ రామాచారికి 2001లో అయిజకు చెందిన వడ్ల సరోజ అలియాస్ వీరమ్మతో వివాహమైంది. వీరికిద్దరు కుమారులు ఉన్నారు. కాగా సరోజ వేరే వారితో వివాహేతర సంబంధం కొనసాగిస్తుందని, విషయంపై ఆమెను మందలించినా మార్పు రాలేదు. కొన్ని సార్లు రాము భార్యను కొట్టేవాడు. ఈ క్రమంలోనే 2009లో భర్తపై ధరూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసులో రాము జైలుకెళ్లాడు. జైలు నుంచి బయటికి వచ్చిన తర్వాత పెద్దల సమక్షంలో కేసు విషయంలో భార్యభర్తలు రాజీపడ్డారు. 2010లో భార్య సరోజను తీసుకుని భర్త రాము సొంతూరు అయిన ధరూరు వెళ్లి కాపురం పెట్టాడు. ఆ క్రమంలో వీరిద్దరికి కూతురు వైష్ణవి జన్మించింది. ఆ తర్వాత కూడా భార్య ఇతరులతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న విషయాన్ని రాము గ్రహించి, పెద్దల సమక్షంలో విడిపోయారు. సరోజ అయిజ పట్టణంలో ముగ్గురు పిల్లలతో కలిసి ఉంటుండగా, రాము ధరూరులో ఉండేవాడు. 2012లో రాము సమీప బంధువు అయిన కర్నూలు జిల్లా కోస్గి గ్రామానికి చెందిన సుజాతను రెండో పెళ్లి చేసుకున్నాడు. ఈ వివాహం తరువాత రెండేళ్లు బెంగుళూరులో ఉండి, తిరిగొచ్చి రెండో భార్య ఊరైన కోస్గిలో కార్పెంటర్ పనిచేసుకుంటూ జీవిస్తుండేవాడు. రెండో భార్యకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అప్పుడప్పుడు అయిజలో ఉన్న మొదటి భార్య పిల్లలను చూసి వస్తుండే వాడు. ఈ క్రమంలో తన భార్య ఇంకా చెడు ప్రవర్తనను మార్చుకోలేదని తెలుసుకుని నచ్చజెప్పేవాడు. ఆమె ప్రవర్తనలో మార్పు రావటం లేదని దీంతో పెద్ద కుమారుడు వినోద్‌కు పెళ్లి సంబంధాలు కూడా రావటం లేదని ఆవేదన చెందేవాడు. సరోజను చంపేస్తే సమస్య తీరిపోతుందని నిర్ణయించుకుని మంగళవారం కోస్గి నుంచి ద్విచక్ర వాహనంపై రాము అయిజకు రాగా, తల్లి సరోజ వద్ద ఉన్న కుమారుడు వినోద్ కలిసి గొడవపెట్టుకుని తలను నేలపై ఉన్న బండకు బలంగా బాదగా మృతి చెందింది. విచారణ జరిపి నిందితులు వడ్లరాము అలియాస్ రామాచారి, వినోద్ అలి యాస్ వడ్ల వినోద్‌ను గురువారం రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.

అనుమతి లేకుండా వెంచర్‌లో బ్లాస్టింగ్

జడ్చర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మునిసిపాలిటీలోని నాగశాల సమీపంలో ఓ వెంచర్‌లో గురువారం అనుమతి లేకుండా బ్లాస్టింగ్ నిర్వహించిన వాహనాన్ని పోలీసులు సీజ్ చేశారు. వెంచర్‌లో ఉన్న రాళ్లను తొలగించేందుకు నిర్వాహకులు బ్లాస్టింగ్ చేయడంపై కేసు చేశారు.

ఇసుక తరలిస్తున్న టిప్పర్, ట్రాక్టర్ పట్టివేత

కోస్గి రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఇసుకను అక్రమ తరలిస్తున్న గుండుమాల్, మద్దూర్ గ్రామాలకు చెందిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం ఎస్‌ఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం.. గుండుమాల్ వాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ గొల్ల కృష్ణయ్య పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. అలాగే ఓ టిప్పర్‌ను కోస్గిలో ని సీహెచ్‌సీ వద్ద గుర్తించి మద్దూర్ చెందిన డ్రైవర్ రామకృష్ణరెడ్డిపై కేసు చేసినట్లు ఎస్‌ఐ వెల్లడించారు.


సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

▸ గద్వాల పట్టణ ఎస్‌ఐ కల్యాణ్‌కుమార్

గద్వాల క్రైం, జులై 3 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇటీవలే కొన్ని సైబర్ నేరాలకు సంబంధించి కేసులు నమోదు చేసినట్లు గద్వాల పట్టణ ఎస్‌ఐ కల్యాణ్‌కుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఇటీవల జరిగిన కేసుల వివరాలను పోలీస్‌స్టేషన్‌లో వెల్లడించారు. లోన్ అప్రూవల్ చేస్తామని, బాధితులకు ప్రాసెసింగ్ ఫీజులు డిమాండ్ చేస్తూ నకిలీ రుణ మంజూరు సందేశాలు, కాల్‌లు వచ్చాయని, చెల్లించిన తర్వాత మోసగాళ్లు అందుబాటులో లేకుండా పోయారన్నారు. ఇందులో బాధితుడికి రూ.5 లక్షలు లోన్ ఇస్తామని చెప్పి, చార్జీల కింద రూ. 40,270 పోగొట్టుకొని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి డబ్బులను ఫ్రీజ్ చేశామన్నారు. స్టాక్ మార్కెట్ పెట్టుబడి మోసంలో నకిలీ యాప్‌లో ఓ బాధితుడు రూ. 50వేలు పెట్టి మోసపోగా ఇందులో రూ. 23,420 ఫ్రీజ్ చేశామన్నారు. పార్ట్ టైం ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పడంతో కొందరు డబ్బులు చెల్లించి మోసపోయి ఫిర్యాదు చేశారన్నారు. ఇద్దరు బాధితులకు సంబంధించి రూ. 6,53,000 పొగొట్టుకోగా ఇందులో రూ. 50,757 ఫ్రీజ్ చేసినట్లు తెలిపారు. సైబర్ నేరాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసగాళ్ల చేతితో డబ్బులు పోగొట్టుకుంటే వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. అలా చేస్తే డబ్బులను ఫ్రీజ్ చేసే అవకాశాలు ఉంటాయన్నారు.

‘ఉపాధి’ పనులపై విచారణ

గద్వాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గద్వాల మండలంలో గతేడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి 31వ తేదీ వరకు ఉపాధి హామీ పథకంలో నిర్వహించిన రూ.8.60కోట్ల పనులపై గురువారం అదనపు కలెక్టర్ నర్సింగరావు ఆధ్వర్యంలో మండల పరిషత్ ఆవరణలో బహిరంగ విచారణ చేపట్టారు. ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4.70కోట్ల పనులు జరిగాయి. ఇందులో రూ. 4.07కోట్లు వేతనాల రూపంలో, రూ.62.80 లక్షల మెటీరియల్ చెల్లింపులు చేశారు. అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.3.88కోట్ల మెటీరియల్ చెల్లింపులు, రూ.2.29లక్షల వేతనాల రూపంలో చెల్లించారు. వీటిపై స్టేట్ రీసోర్స్ పర్సన్ రాజు ఆధ్వర్యంలో పది మంది డీఆర్‌పీలతో 12 రోజుల పాటు విచారణ చేశారు. ఈ విచారణలో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కొలతలలో లోపాలు, ఎక్కువ బిల్లుల చెల్లింపులు, పనికి రాని వారిపై వేతనాల చెల్లింపులు, హాజరు నమోదులో లోపాలు వంటివి బయటపడ్డాయి. పని అనుమతులు ఒకచోట ఉంటే మరోచోట నిర్వహణతో పాటు భారీగా అవినీతి బయటపడుతున్నట్లు తెలుస్తుంది. విచారణ నెమ్మదిగా సాగడంతో అదనపు కలెక్టర్ బాధ్యులపై రికవరీలు, జరిమానాలు, షోకాజ్‌నోటీసులు జారీ చేస్తున్నప్పటికీ బయటకు రాకుండా చూసుకుంటున్నారు. కాగా ఏడు గ్రామాల్లో రూ.86,952 అవినీతి జరిగినట్లు తెలిపారు. విచారణ అర్ధరాత్రి వరకు జరిగే అవకాశం ఉండటంతో శుక్రవారం వివరిస్తామని ఏపీవో విజయలలిత తెలిపారు.



ప్రకృతి ఒడిలో.. పెళ్లి పందిరి

కొల్లాపూర్ నుంచి నల్లమల అడవి మధ్య సోమశిల గ్రామానికి వెళ్లే రహదారి

▸ డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు వేదిక కానున్న సోమశిల

▸ కృష్ణానది తీరాన పెళ్లిళ్లు, శుభకార్యాలకు అవకాశం

▸ ఆధునిక, విలాసవంతమైన భవనాల నిర్మాణం

▸ కొత్త అందాలను సంతరించుకోనున్న పర్యాటక కేంద్రం

కొల్లాపూర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో సోమశిల కూడా ఒకటి. ఒకవైపు రెండు కొండల నడుమ పరవళ్లు తొక్కే కృష్ణానది, మరో వైపు ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లే లలితాంబికా సోమేశ్వరాలయం పర్యాటకులను ఆకట్టుకుంటోంది. తాజాగా డెస్టినేషన్ వెడ్డింగ్‌ల కోసం అభివృద్ధి చేసేందుకు ఎంపిక చేయడంతో సోమశిల ప్రాంతం కొత్త సొబగులను సంతరించుకోనున్నది. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అందుకు అవసరమయ్యైన అన్ని సదుపాయాలు కల్పించనున్నది. కృష్ణానది తీరాన ఆధునిక, విలాసవంతమైన భవనాలను నిర్మించనున్నారు.

అతిథులకు అవసరమైన గెస్ట్‌హౌస్‌లు, సదస్సుల నిర్వహణ కోసం కాన్ఫరెన్స్ హాళ్లు, ఫొటో, వీడియో సెషన్ల కోసం ఉద్యానవనాలు, సెల్ఫీపాయింట్లు, చిన్నారులు ఆడుకునేందుకు అవసరమైన ఉయ్యాలలు, జారుడు బల్లలు తదితర సౌకర్యాలు కల్పించనున్నారు. దీంతో దేశవ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన వెడ్డింగ్ డెస్టినేషన్ కేంద్రాలు జైపూర్, రాజస్థాన్, ఉదయ్‌పూర్, గోవా, ఊటీ, కేరళ తదితర ప్రాంతాల సరసన మన సోమశిల కూడా చేరబోతున్నది.

రాష్ట్రంలో నాలుగు ప్రాంతాలు

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పర్యాటక పాలసీ మేరకు వెడ్డింగ్ డెస్టినేషన్‌ను అభివృద్ధి చేసేందుకు రాష్ట్రంలో నాలుగు ప్రాంతాలను గుర్తించింది. హైదరాబాద్ నుంచి రాకపోకలకు సులువుగా ఉన్న ఆహ్లాదకర ప్రాంతాలకు ప్రాధాన్యం ఇచ్చింది. అందులో కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్, యాదాద్రి భువనగిరి జిల్లాలోని బస్వాపూర్, నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్, బుద్ధవనం ప్రాజెక్టు, వీటితో పాటు సోమశిల ప్రాంతాల్లో వెడ్డింగ్ డెస్టినేషన్ అభివృద్ధి కోసం స్థలాలను గుర్తించారు. ఈ విషయంపై టూరిజం శాఖ అధికారులు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి చర్చించినట్లు తెలిసింది.

అందరికీ అందుబాటులో..

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలకు చెందిన సంపన్న కుటుంబాలు వివాహ వేడుకలను నిర్వహించుకునేందుకు రాజస్థాన్, జైపూర్, ఊటీ, కేరళ ప్రాంతాలను ఎంపిక చేసుకుంటున్నారు. అందుకోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. బంధు మిత్రులతో దూర ప్రాంతాలకు వెళ్లేందుకు వ్యయ ప్రయాసలకు గురవుతుంటారు. తాజాగా సోమశిల ప్రాంతాన్ని డెస్టినేషన్ వెడ్డింగ్‌ల కోసం అభివృద్ధి చేయనుండటంతో అందరికీ అందుబాటులోకి రానున్నది. అత్యంత ఆర్భాటంగా పెళ్లిళ్లు, శుభకార్యాలు, విందులు, వినోదాలు నిర్వహించుకునేందుకు అవకాశం లభించనున్నది. దీంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయి సభలు, సమావేశాలు, చర్చాగోష్ఠిలు, వర్క్‌షాపులు నిర్వహించుకునేందుకు వసతులను పర్యాటక శాఖ కల్పించనున్నది.

మరచిపోలేని అనుభూతి

వివాహాలను స్థానిక ఫంక్షన్ హాళ్లలో నిర్వహించుకోవడం సర్వసాధారణం. అలా కాకుండా దూర ప్రాంతాలకు వధూవరులు, వారి కుటుంబసభ్యులు, స్నేహితులతో కలిసి వెళ్లి ఆధునిక వసతులు, ప్రకృతి అందాలు, రాజభవనాల్లో వివాహం చేసుకోవడాన్ని డెస్టినేషన్ వెడ్డింగ్ అంటారు. ఇలా పెళ్లి చేసుకోవడం వారికి మరచిపోలేని అనుభూతిని కలిగిస్తుంది. మనసుకు నచ్చిన ప్రదేశంలో, ఆహ్లాదకర వాతావరణంలో, బంధు మిత్రుల సమక్షంలో నిర్వహించుకునే ఈ వేడుకలు వారికి మరచిపోలేని అనుభూతిని అందిసాయి. ప్రస్తుతం మన దేశంలోని గోవా సముద్ర తీరం, ఊటీ పర్వత ప్రాంతాలు, ఉదయపూర్, జైపూర్, రాజస్థాన్‌లలోని రాజమహల్‌లలో వెడ్డింగ్ డెస్టినేషన్ జరుగుతున్నాయి. త్వరలోనే ఆ జాబితాల్లో మన సోమశిల కూడా చేరనున్నది.


వరద జలాలతో నిండుకుండలా సోమశిల వద్ద కృష్ణానది

జానంపేటలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల

▸ భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన అధికారులు


జానంపేట జెడ్పీహెచ్‌ఎస్ వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, డీఈవో ప్రవీణ్‌కుమార్, అధికారులు

మూసాపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలంలోని జానంపేట జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో గురువారం ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం స్థలాన్ని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ పరిశీలించారు. ప్రభుత్వం నియోజకవర్గానికి రెండు ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా దేవరకద్ర నియోజకవర్గంలో జానంపేట పాఠశాల ఆవరణలో ఐదు ఎకరాల పొలం ఉండగా, పాఠశాల ఏర్పాటుకు మూడు ఎకరాలు అవసరం ఉందని అధికారులు తెలిపారు. ఇక్కడ స్థలంతో పాటు పాఠశాలలోని వసతులు, సౌకర్యాలపై ఆరా తీశారు.

అదేవిధంగా జెడ్పీ ఉన్నత పాఠశాలలోకి వెళ్లి విద్యార్థులచే ఆంగ్లం చదివించి విద్యాప్రమాణాలు తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. పాఠశాల ఆవరణలో ప్రహరీ, అదనపు గదుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో డీఈవో ప్రవీణ్‌కుమార్, ఏఎంవో దుంకుడు శ్రీనివాస్, ఎంపీడీవో కృష్ణయ్య, ఎంఈవో రాజేశ్వర్‌రెడ్డి, హెచ్‌ఎం గీతారాణి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యం

▸ నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

దామరగిద్ద, జూలై 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. నారా యణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని గడిమున్కన్‌పల్లిలో మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఎక్కడ చూసినా బీఆర్‌ఎస్ పదేళ్లలో చేసి న అభివృద్ధే కనిపిస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకు చేసిందేమీ లేదన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తగిన బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సుభాష్, చంద్ర కాంత్, వెంకట్‌రెడ్డి, బక్క నర్సప్ప, దామోదర్ రెడ్డి, బసంత్‌రాజ్ పటేల్, నాయకులు పాల్గొన్నారు.

ధ్యానం చేస్తే శరీరంలో ప్రతీ కణం పునరుత్తేజం

▸ పీయూ వీసీ జీఎన్ శ్రీనివాస్


మాట్లాడుతున్న పీయూ వీసీ జీఎన్ శ్రీనివాస్

పాలమూరు యూనివర్సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ధ్యానం చేస్తే శరీరంలో ప్రతీ కణం పునరుత్తేజం చెందుతుందని పీయూ వీసీ జీఎన్ శ్రీ నివాస్ అన్నారు. గురువారం యూనివర్సిటీలోని ఫార్మసీ ఆడిటోరియంలో ఎన్‌ఎస్‌ఎస్ సెల్, కన్హా శాంతివనం ఇన్‌స్టిట్యూట్ సంయుక్తంగా హార్ట్‌ఫుల్‌నెస్ మె డిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. రోజువారి జీవితంలో బిజీగా ఉన్న ఉద్యోగులకు, విద్యార్థులకు ఉపశమనం కలగాలంటే మెడిటేషన్ చేయాలన్నారు. అనంతరం ముఖ్య వక్త కృష్ణారావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ధాన్యంను దినచర్యలో భాగంగా మార్చుకో వాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పూస రమేష్ బాబు, కన్వీనర్ చంద్రకిరణ్, కో-కన్వీనర్ ప్రవీణ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, హార్ట్‌ఫుల్ ఫౌండేషన్ ప్రతినిధులు రామ్‌రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల శ్రమను గుర్తించని వ్యవస్థను నిలదీయాలి

▸ ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి


మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి

వనపర్తి టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మహిళ శ్రమను గుర్తించని వ్యవస్థను నిలదీయాల్సిన అవసరముందని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐద్వా సంఘం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. ప్రస్తుతం దేశంలో ప్రభుత్వ విధానాలు కార్మికులకు వ్యతిరేకంగా, మహిళలకు అన్యాయంగా మారుతున్నాయన్నారు. రోజురోజుకు ప్రైవేటీకరణ పెరుగుతుందని, కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. ఆరోగ్య, విద్య హక్కు, భద్రత వంటివి మహిళలకు యథార్థంగా లభించాలంటే పోరాటం సాగించాల్సిందేనన్నారు. జూలై 9న జరగనున్న సార్వత్రిక సమ్మె ఈ పోరాటానికి ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ.. మహిళలపై జరిగే దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయ న్నారు. సమావేశంలో లక్ష్మి, సాయిలీల, కవిత, ఉమా, శాంతమ్మ తదితరులు పా ల్గొన్నారు.

మరింత వేగంగా పోస్టల్ సేవలు

▸ మహబూబ్‌నగర్ డివిజన్ పోస్టల్ పర్యవేక్షకురాలు విజయజ్యోతి

▸ తపాలా కార్యాలయంలో ఇండిపెండెంట్ డెలివరీ సెంటర్ ప్రారంభం


ఇండిపెండెంట్ డెలివరీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న డివిజన్ పోస్టల్ పర్యవేక్షకురాలు విజయజ్యోతి

మహబూబ్‌నగర్ టౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రధాన తపాలా కార్యాలయంలో ఇండిపెండెంట్ డెలివరీ సెంటర్‌ను డివిజన్ పోస్టల్ పర్యవేక్షకురాలు విజయజ్యోతి గురువారం ప్రారంభించారు. ఏళ్లుగా సైకిల్‌పై ఉత్తరాలు పోస్టుమాన్ ఇచ్చేవారని, ప్రస్తుత పరిస్థితులకి అనుగుణంగా టూవీలర్‌పై డెలివరీ ఇవ్వడం ఇండిపెండెంట్ డెలివరీ సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. టూవీలర్ లేని వారికి టూవీలర్ ఏర్పాటు చేయడం, ఉన్న వారికి పెట్రోల్ ఖర్చులు చెల్లిస్తామన్నారు. దీంతో పాటు ఆదివారాలు కూడా డెలివరీ చే స్తారని, దీంతో ఉత్తరాలు మరింత వేగంగా ప్రజలకు ఇవ్వడానిక ఎంతో దోహద పడుతుందన్నారు. కార్యక్రమంలో పోస్టల్ ఇన్‌స్పెక్టర్ వంశీ, అశోకరెడ్డి, తపాలా శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్ ఫలితాలు విడుదల

మహబూబ్‌నగర్‌స్పోర్ట్స్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతి ప్రవేశాలకు జిల్లా స్థాయి నుంచి ఎంపికైన విద్యార్థుల వివరాలను డీవైఎస్‌వో శ్రీనివాస్ గురువారం విడుదల చేశారు. పది మంది బాలురు, 8 మంది బాలికలను ఎంపిక చేశారు. బాలుర విభాగంలో కొత్తపల్లి ప్రేమ్ కుమార్, ముడావత్ యశ్వంత్, జీ.రిషితేజ్, బెక్కరి వర్షిత్, కట్ల ఆదిత్య, చాకలి మోక్షిత్, కే. జయంత్‌మణి, ఏ.శౌర్యయాదవ్, నదీశ్వర్, మదుపార్థ, బాలికల విభాగంలో బద్రవత్ వరలక్ష్మి, భావ్యశ్రీరాథోడ్, వింజమూరి భవ్యశ్రీ, కుమ్మరి శిరీ ష, హరిక, గోద లిఖిత, కుర్వప్రణవి ఎంపికయ్యారు. విద్యార్థుల జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్, హెచ్‌ఎం జారీ చేసిన మూడవ తరగతి బోనఫైడ్, ఉత్తీర్ణత సాధించిన ధ్రువీకరణ పత్రం, రెండు ఫొటోలతో హకీంపేట్‌లోని స్పోర్ట్స్ స్కూల్‌కు హాజరుకావాలన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

కల్వకుర్తి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో గత నెల జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు న్విహించారు. ఇందులో జెడ్పీహెచ్‌ఎస్ 7వ తరగతి విద్యార్థి జ్యోష్ణవి ప్రతిభ కనబరిచింది. ఈ నెల 5, 6వ తేదీల్లో హనుమకొండ జిల్లాలోని జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో 11వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా తరఫున ట్రయాథలిన్ అథ్లెటిక్స్ పోటీలో పాల్గొంటుందని పాఠశాల హెచ్‌ఎం సీహెచ్ వెంక టరమణ, ఫిజికల్ డైరెక్టర్ యాదయ్యగౌడ్ గురువారం తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఆమెను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

జెన్‌కో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

▸ జెన్‌కో సీఈకి వినతి


జెన్‌కో సీఈకి బొకె అందిస్తున్న ఉద్యోగులు, కార్మికులు

దోమలపెంట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ కేంద్రంలో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గురువారం జెన్‌కో నూతన సీఈ కేవీవీ సత్యనారాయణను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా 1535 యూనియన్ రా ష్ట్ర ఉపాధ్యక్షుడు సుంకరి లవకుమార్, టీఆర్‌వీకేఎస్ నాయకుడు కావేడి రాము మాట్లాడుతూ.. ఉద్యోగులకు, కార్మికులకు సరైన వైద్యం, డీఏవీ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన అందడం లేదన్నారు. అంబులెన్స్, క్యాంటీన్ మరమత్తులు, రెండు రెస్ట్ రూములు, మరుగుదొడ్లు, మూ త్రశాలలు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈగలపెంట సీఈ సర్కిల్ కార్యాలయంలో పనిచేస్తున్న వారిని, భూగర్భ కేంద్రంలో విధులు పాల్గొనే వారికి మార్పులు చేర్పులు చేయాలన్నారు. ఉద్యోగులు ఆరోగ్యంగా ఉండేందుకు అన్ని వసతులతో గ్రౌండ్‌ను ఏర్పాటు చేయాని కోరారు. అన్ని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్ర మంలో తిరుపతయ్య, హనుమంతు, శ్రీనివాస్, విజయ్, వెంకటయ్య, గురువయ్య, ప్రసాద్, మత్రు, పీర పాల్గొన్నారు.

ధరూర్‌లో పట్టపగలే చోరీ

▸ బంగారు, నగదు అపహరణ

దరూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా దరూరు మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న బంగారు, నగదు అపహరించినట్లు బాధితుడు తెలిపారు. కారు డ్రైవర్ ఉప్పరి రవి స్థానిక బీసీ కాలనీలో నివాసముంటున్నాడు. గురువారం కుటుంబ సభ్యులు ఎవరూ ఇంట్లో లేకపోవడంతో మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో దుండగులు ఇంట్లోని మూడు తులాల బంగారం, నగదు, కొద్దిపాటి వెండిని అపహరించినట్లు తెలిపారు. బీరువా పగులగొట్టి ఉండటాన్ని గమనించి కుటుంబ సభ్యులకు తెలిపారు. బాధితుడు రవి ధరూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్‌ఐ శ్రీహరి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

200 మిలియన్ యూనిట్లకు చేరువలో విద్యుదుత్పత్తి

ఆత్మకూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జూరాలలోని జల విద్యుదుత్పత్తి 200 మిలియన్ యూనిట్లకు అతి చేరువలో ఉందని ఎస్‌ఈ శ్రీధర్ గురువారం తెలిపారు. ఎగువ నుంచి ఆశించిన మేర వరద వస్తున్నందున ఎగువ ఉత్పత్తి కేంద్రంలో ఐదు యూనిట్లు ప్రారంభించి 3.374 మిలియన్ యూనిట్ల ఉత్పత్తిని రా బట్టగలిగామని తెలిపారు. ఇప్పటి వరకు 82.817 మిలియన్ యూనిట్లను చేప ట్టినట్లు పేర్కొన్నారు. దిగువ కేంద్రంలో ఆరు యూనిట్లను ప్రారంభించి 4.388 మిలియన్ యూనిట్ల ఉత్పత్తిని, ఇప్పటి వరకు 99.730 మిలియన్ యూనిట్లను రాబట్టినట్లు తెలిపారు. వరద ఇలాగే కొనసాగితే నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించే అవకాశం ఉందని తెలిపారు.

నల్లకుంట చెరువులో అక్రమ కట్టడాలు తొలగింపు

జడ్చర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల మునిసిపాలిటీ పరిధిలో ఉన్న నల్లకుంట చెరువులో నిర్మించిన ప్రహరీని గురువారం మునిసిపల్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు కూల్చివేశారు.

ఎఫ్ టీఎల్‌లో నిర్మాణాలు చేపట్టవద్దంటూ ఇరిగేషన్ శాఖ నోటీసులు జారీ చేసినా చేపట్టారని తెలిపారు. ఈ అంశంపై ఎఫ్‌టీఎల్‌లో పట్టా భూమి యజమానులు కోర్టుకు వెళ్లారు. చెరువును డీనోటిఫైడ్ చేయాలంటూ ఎఫ్‌టీఎల్‌లో నీరు నిల్వ ఉండటం లేదంటూ అదనపు కలెక్టర్‌కు అర్జీ పెట్టుకున్నారు.

ఎఫ్‌టీఎల్‌లో ఉన్న నిర్మాణాలు తొలగించాలని కోర్టు ఇచ్చిన ఆదే శాలమేరకు కూల్చివే స్తున్నట్లు అధికారులు తెలిపారు. నోటీసులు లేకుండా ఎలా కూలుస్తారంటూ అధికారులను భూమి యజమానులు ప్రశ్నించారు. మునిసిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి చేరుకుని కోర్టు ఆదేశాలమేరకే నిర్మాణాలను కూల్చి వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్‌ఐ మల్లేష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.


shanthi TALKIES
MYTHRI MOVIE DISTRIBUTORS LLP
RELEASING TODAY
SIDDHARTH
SARATH KUMAR
3BHK
'Every Ordinary Family has an Extraordinary Story'
WRITER • DIRECTOR SRI GANESH
PRODUCED BY ARUN VISWA
PRODUCED BY ARUN VISWA


ప్రపంచవ్యాప్తంగా
నేడే
విడుదల
జురాసిక్ వరల్డ్
IN CINEMAS JULY 4
RELEASING IN ENGLISH, HINDI, TAMIL AND TELUGU
IN 3D
UNIVERSAL


ANIL SUNKARA PROUDLY PRESENTS
SKYLINE MOVIES
SHOW TIME
నేడే
విడుదల
WRITTEN & DIRECTED BY MADHAN DAKSHINAMOORTHY
PRODUCER
KISHORE GARIKIPATI (G K)


ప్రపంచవ్యాప్తంగా
జూలై
11
విడుదల
IT BEGINS
A JAMES GUNN FILM
DC STUDIOS
సూపర్‌మ్యాన్
SUPERMAN
ONLY IN CINEMAS JULY 11
IN ENGLISH, HINDI & TELUGU
IN 3D & IMAX 3D
REAL D 3D
Dolby Cinema
IMAX
WARNER BROS. PICTURES RELEASE THROUGH NVR CINEMA - 9966963111


SMT.ANITHA PRESENTS
SRI VENKATESWARA CREATIONS
DIL RAJU PRODUCTION
T-SERIES MUSIC
నేడే
విడుదల
NITHIIN
తమ్ముడు
SRIRAM VENU
RAJU SHIRISH
K V GUHAN B.AJANEESH LOKNATH SH.PRAWIN PUDI G M SEKHAR

ఇల్లు కట్టుకుంటేే.. డబ్బులు జమ

» ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

» 1493 ఇందిరమ్మ ఇళ్లకు ప్రొసీడింగ్స్ అందజేత



ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద మనసుతో పేదలకు ఇందిరమ్మ ఇళ్లను ఇస్తుందని, ఇల్లు కట్టుకుంటే నేరుగా మీ అకౌంట్లలో డబ్బులు జమచేస్తారని, ఇందులో ఎవరికీ ఒక్క రూపాయి లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మినీ శిల్పారామంలో నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల 1493 మందికి ప్రొసీడింగ్స్ అందజేసి, మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్లలో 1500 ఇళ్లు ఇవ్వలేదని, కానీ కాంగ్రెస్ ఏడాదిన్నరలోపే రెండు వేల ఇళ్లు మంజూరు చేసిందని, ప్రస్తుతం 1500 త్వరలోనే మరో 500 ఇళ్లకు ప్రొసీడింగ్స్ ఇస్తామన్నారు. వచ్చే సంవత్సరం మళ్లీ 2000 ఇళ్లు ఇస్తామని వెల్లడించారు. లైబజార్ రద్దు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు రద్దు చేశామని, ఇళ్లు లేని వారికి ఇళ్లు ఇస్తామని చెప్పిన మాట కూడా నిలబెట్టుకున్నామని తెలిపారు. మహిళల కోసం మయూరి కోఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసి, మీ అందరినీ అందులో సభ్యులుగా చేసి మునిసిపల్ కార్పొరేషన్, సెర్ప్ ద్వారా కార్యక్రమాలు చేపడుతామన్నారు. తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లాకొత్వాల్, కమిషనర్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహరెడ్డి, నాయకులు సంజీవ్‌ముదిరాజ్, ఆనంద్‌కుమార్ గౌడ్, బెక్కరి అనిత, వినోద్‌కుమార్, ఎన్పీ వెంకటేశ్, సురేందర్‌రెడ్డి, సిరాజ్‌ఖాద్రి, సీజే బెనహర్, అవేజ్, అజ్మత్‌అలీ, సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ వారం ఇందిరమ్మ ఇంటి బిల్లులు - నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

కోయిలకొండ/పాలమూరు యూనివర్సిటీ : ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకొనే వారికి ప్రతీ సోమవారం ప్రభుత్వం బిల్లులు అందించడం జరుగుతుందని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించి, మాట్లాడారు. పేదవారి సొంతింటి కల సాకారం చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. మండలంలో 800 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, త్వరలో రేషన్‌కార్డులు కూడా అందనున్నాయని తెలిపారు. అంతకు ముందు జిల్లా కేంద్రం నుంచి సురారం బస్సును ప్రారంభించారు. అదే విధంగా మహబూబ్‌నగర్ మండలం మణికొండలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డితో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు.

సార్వత్రిక సమ్మెకు వామపక్షాల మద్దతు



మహబూబ్‌నగర్‌లో మాట్లాడుతున్న వామపక్ష నాయకుడు రాంచందర్



జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సమ్మె నోటీసు ఇస్తున్న కార్మికులు

పాలమూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 9న ఆల్‌ట్రేడ్ యూనియన్స్ చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు వామపక్షాలు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్, మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాంచందర్ ప్రకటించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో సీపీఎం, సీపీఐ, మాస్‌లైన్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కిల్లె గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి, చంద్రకాంత్, రాంరెడ్డి, గాలెన్న, భానుప్రసాద్, సురేష్, అల్వాల్‌రెడ్డి పాల్గొన్నారు.

రైస్ మిల్లర్ యజమానులకు సమ్మె నోటీసు

ఈనెల 9న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెకు గురువారం జిల్లా కేంద్రంలోని రైస్‌మిల్ యజమాని కృష్ణయ్యకు జిల్లా రైస్‌అండ్‌ఆయిల్ మిల్ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు దాసు, కార్యదర్శి ఆర్.శేఖర్, ఆంజనేయులు, కృష్ణయ్య, బుజ్జి, వెంకటయ్య పాల్గొన్నారు.

● మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం) : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9న నిర్వహించే సార్వత్రిక సమ్మె నోటీసులను గురువారం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనాలోచితంగా అసంబద్ధంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు, కార్మిక వర్గ సంక్షేమానికి మరణ శాసనం అన్నారు. యూనియన్ బ్రాంచి అధ్యక్షుడు చెన్నయ్య, నాయకులు మొగులన్న, గోపాల్‌నాయక్, సతీష్‌రెడ్డి, రంగన్న, బాలకోటి, దేవానంద్ ఉన్నారు.

సమ్మెను విజయవంతం చేయండి

మిడ్జిల్ : సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవనంలో ఏర్పాటు చేసిన సీఐటీయూ మండల జనరల్‌బాడీ సమావేశానికి అయన ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఇండియన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్‌గౌడ్, వ్యకాస జిల్లా కార్యదర్శి జగన్, నాయకులు బాలస్వామి, మల్లేష్, చెన్నయ్య, మాసమ్మ, నాగయ్య, నారాయణ, వెంకటమ్మ, యాదయ్య, జంగయ్య పాల్గొన్నారు.

● జడ్చర్ల : ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఈనెల 9న చేపట్టే దేశవ్యాప్త సమ్మె నోటీసును జడ్చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రతాప్‌చౌహాన్‌కు సీఐటీయూ నాయకుడు సత్తయ్య ఆశాలతో కలిసి అందజేశారు. ఆశాలు శివలీల, నర్సమ్మ, సమంత, కృష్ణవేణి, మంజుల, స్వర్ణలత, ప్రేమలత, జయలక్ష్మి, సరోజ, సుజాత, రజియా, సుగుణ, లత, శిరీష, సునీత పాల్గొన్నారు.

ఓటరు నమోదు పారదర్శకంగా ఉండాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

నవాబ్‌పేట, దేవరకద్ర, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఓటు నమోదు ప్రక్రియలో పొరపాట్లకు తావివ్వొద్దని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం నవాబ్‌పేట మండల కేంద్రంలో, దేవరకద్ర మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన బీఎల్‌వోల సమావేశానికి ఆయన పాల్గొని, మాట్లాడారు. రెండు చోట్ల ఓటు ఉంటే రద్దు చేయాలని కోరారు. బీఎల్‌వోలు ఇంటింటికీ తిరిగి ఓటు నమోదు చేయాలన్నారు. బీఎల్‌వోలు అడిగిన ప్రతీ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. తహసీల్దార్లు శ్రీనివాస్, కృష్ణయ్య, డీటీ దీపిక, స్వప్న, ఆర్ఐ శరత్‌నాయక్ పాల్గొన్నారు.

ఫైరవీలకు తావివ్వొద్దు

మహమ్మదాబాద్/గండీడ్ : కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పని చేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, రికార్డులను తనిఖీ చేశారు. సమస్యల కోసం వచ్చే ప్రజలకు ఫైరవీలకు తావు లేకుండా సమస్యలు సకాలంలో పరిష్కరించాలన్నారు. తహసీల్దార్ విద్యా సాగర్‌రెడ్డి, డీటీ శేఖర్‌తో అంశాలపై చర్చించారు.

● హన్వాడ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలకు నిర్వహించిన శిక్షణ తరగతులకు ఆర్డీవో నవీన్‌కుమార్ పాలమూర్ నియోజకవర్గంలోని 1వ బూత్ నుంచి 48వ బూత్ వరకు ఉన్న బీఎల్‌వోలకు శిక్షణ నిర్వహించారు. బీఎల్‌వోలు ఇక్కడ తీసుకున్న శిక్షణను అవగాహన చేసుకొని తప్పులు లేకుండా ఓటరు లిస్టును సిద్ధం చేయాలన్నారు. తహసీల్దార్ కిష్టానాయక్, డీటీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

మహబుబ్‌నగర్ రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయాధికారి ఇందిర సూచించారు. గురువారం మండలంలోని ధర్మపూర్‌లోని మహత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సుకు ఆమె పాల్గొని, మాట్లాడారు. బాల్యవివాహాల నివారణ, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల చట్టాల వంటి అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ఉచిత న్యాయ సలహాలతో పాటు బాలల రక్షణ సంరక్షణపై ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదన్నారు. 14 సంవత్సరాలలోపు పిల్లలు పాఠశాలలో ఉండాలని తెలిపారు. బాలలకు ఏదైన సమస్య వస్తే 1098 టోల్ ఫ్రీ నెంబర్ లేదా జిల్లా న్యాయసేవాధికారి సంస్థ నెంబర్ 15100కు సంప్రదిస్తే పరిష్కారం చూపుతారని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటరమణ, వైస్ ప్రిన్సిపాల్ శివ, పారా లీగల్ వాలంటీర్ పల్లెమోని యాదయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప సేవా సమితి పట్టణ కమిటీ ఎన్నిక



అయ్యప్ప సేవా సమితి నూతన కార్యవర్గ సభ్యులు

తమహబూబ్‌నగర్ న్యూటౌన్, 3 (ఆంధ్రజ్యోతి) : అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి కమిటీని గురువారం అయ్యప్ప స్వామి ఆలయంలో అఖిల భారత అయ్యప్ప సేవా సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సీమ నరేందర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. పాలమూరు నగర అధ్యక్షుడిగా నరసింహరావు, ప్రధాన కార్యదర్శిగా యాదయ్యగౌడ్, ఉపాధ్యక్షుడిగా భీంరాజ్, రఘు, శ్రీను, యాదయ్య, శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా హన్మంత్‌రెడ్డి, సత్యం, అరుణ్, కార్తికాచారి, కోశాధికారిగా బాలప్రసాద్, కార్యదర్శులుగా కొండల్, శివకుమార్, ఛత్రపతి, శ్రావణ్‌కుమార్, ప్రమోద్, శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అమావాస్య అన్నదాన కమిటీ అధ్యక్షుడిగా రఘురాం గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జయ రవిశంకర్, ఉపాధ్యక్షుడిగా బాలస్వామి, కోశాధికారిగా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులను సత్కరించారు.

వైస్ చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలి

పాలమూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి భాస్కర్‌పై వైస్ చైర్మన్ పెద్ద విజయ్ అకారణంగా దాడి చేయటం సరికాదని టీజీఈ జేఏసీ చైర్మన్ రాజీవ్‌రెడ్డి అన్నారు. గురువారం కలెక్టర్‌ను కలిసిన ప్రతినిధి బృందం వైస్ చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చంద్రానాయక్, కృష్ణమోహన్, వెంకటరాంరెడ్డి, మల్లయ్య, సుభాస్, చంద్రబోస్, టైటస్‌పాల్, డీఎంసీ బాలమణి, ఏయంసీ ఉద్యోగులు చంద్రశేఖర్, వెంకట్రాములు, దినేష్, ఉమామహేశ్వరి, శమంత తదితరులు పాల్గొన్నారు.

రేపు ధ్రువ పత్రాల పరిశీలన

మహబూబ్‌నగర్ విద్యావిభాగం జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లలో ఖాళీగా ఉన్న 11 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం 2023-24లో పరీక్ష రాసి మెరిట్ ప్రతి పాదికన రూపొందించిన జాబితాలో ఉన్న అభ్యర్థులు 1:3 వివరాలు డీఈవో కార్యాలయంలో ఉంచినట్లు డీఈవో ప్రవీణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి జాబితాలో పేర్లు ఉన్న అభ్యర్థులు ఈనెల 5న ఆర్వీఎం మీటింగ్ హాల్‌లో ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని, కావున అభ్యర్థులే హాజరుకావాలన్నారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు .

కేజీబీవీల్లో నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం..

జిల్లాలోని కేజీబీవీలలో ఖాళీగా ఉన్న నాన్‌టీచింగ్ పోస్టులకు సంబంధించి ఈనెల 4 నుంచి 8 వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో ప్రవీణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి వివరాలు డీఈవో వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు.

వార్డులను పరిశీలించిన మునిసిపల్ చైర్మన్

జడ్చర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జడ్చర్ల పట్టణంలోని పలు వార్డుల్లో గురువారం మునిసిపల్ చైర్మన్ పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు సతీష్, ఉమాదేవి, ఉమాశంకర్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు. 3వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మాణం చేపట్టాలని కోరారు. 7వ వార్డులో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. అదే విధంగా 23వ వార్డులో డెంగీ కేసు నమోదు కావటంతో మునిసిపల్ సిబ్బందితో శానిటేషన్ చేయించినట్లు తెలిపారు.

న్యూస్ బాక్స్

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

దేవరకద్ర, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇళ్లు నాణ్యవంతంగా నిర్మించాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రావు లబ్ధిదారులకు సూచించారు. గురువారం మండలంలోని నాగారం, పెద్దరామూర్ గ్రామాల్లో ఇంటి నిర్మాణ పనులు పరిశీలించి, మాట్లాడారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

నవాబ్‌పేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రాంసింగ్ తండా, ఊరంచు తండాలో గురువారం ఎంపీడీవో జయరాములు గిరిజనులకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

జడ్చర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జడ్చర్ల పట్టణంలో అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీ చైర్మన్ దానం హరిబాబు గురువారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. అధిక ఫీజులతో పేదలను మోసం చేయడంతో పాటు విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కన్వీనర్ గోల్కొండ మధు పాల్గొన్నారు.

టీచర్ల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరుతూ గురువారం పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్యాంబాబు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో హెచ్ఎం పోస్టు, స్కూల్ అసిస్టెంట్ పోస్టు ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు.

కేంద్రం నిరంకుశ విధానాలు విడనాడాలి

పాలమూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసే నిరంకుశ విధానాలు విడనాడాలని సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ సహాయ కార్యదర్శి తిరుపతయ్య, మద్దిలేటి, రాజేశ్వర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ భవనంలో ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, టీచర్లు, ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. కేంద్ర కార్మిక సంఘాలు, ఇండిపెండెంట్ ఫెడరేషన్లు, అసోసియేషన్లు ఇచ్చిన పిలుపుమేరకు జూలై9న దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలన్నారు. సదస్సులో అన్ని ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధాశక్తిని పెంచేందుకే ఏఐ కేంద్రాలు



ఏఐ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంఈవో

మూసాపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల్లో అడ్వాన్స్ టెక్నాలజీ కృత్రిమ మేధాశక్తిని పెంచడానికి ఏఐ కంప్యూటర్ కేంద్రాలు ఉపయోగపడుతాయని ఎంఈవో రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నిజాలాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఏఐ కంప్యూటర్ సెంటర్ ప్రారంభించారు.

ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

మిడ్జిల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిలువేరు గ్రామ శివారులోని దుందుబీవాగు పరిసర ప్రాంతం నుంచి గురువారం రాత్రి ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకొని చిలువేరు గ్రామానికి చెందిన రైతులు గ్రామ పంచాయతీ వద్ద ఉంచి పోలీసులకు సమాచారం అందించారు. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండల తహసీల్దార్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుకను తరలించేందుకు అనుమతులిచ్చారని తెలిసిందని, శుక్రవారం మిడ్జిల్ తహసీల్దార్‌తో విచారణ చేయించి తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు ఎస్ఐ శివనాగేశ్వర్ నాయుడు తెలిపారు. ప్రస్తుతం ట్రాక్టర్లు పోలీస్‌స్టేషన్‌లో ఉన్నాయి.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

గండీడ్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గోవిందుపల్లి అనుబంధమైన పీర్లంతండాలో గురువారం నాయకులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు టిక్యానాయక్, తండా నాయకులు గణేష్, హర్యానాయక్, బలరాం, సీతాబాయి పాల్గొన్నారు.

జడ్చర్ల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా ధృవ

జడ్చర్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జడ్చర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడుగా లయన్ బాదిమి ధృవ ప్రమాణస్వీకారం చేశారు. పట్టణంలోని లయన్స్ సేవా కేంద్రంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడుగా ధృవ, ప్రధాన కార్యదర్శిగా కాల్వ రాంరెడ్డి, కోశాధికారిగా కోదూరు వెంకటేశ్ ప్రమాణస్వీకారం చేశారు. జేపీఎన్‌సీఈ విద్యా సంస్థల చైర్మన్ కెఎస్ రవికుమార్, బాదిమి శివకుమార్, లయన్ నటరాజ్, డాక్టర్ శశికాంత్, మనోహర్‌రెడ్డి, జడ్చర్ల లయన్స్ క్లబ్ చార్టర్ అధ్యక్షుడు డాక్టర్ రాంరెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

మహబూబ్‌నగర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : వర్షాకాలంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ జానకి గురువారం ఒక ప్రకటనలో కోరారు. వర్షాలు కురిసే సమయంలో విద్యుత్ తీగలు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ల చుట్టూ నీరు చేరి ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. గతంలో విద్యుదాఘాతానికి గురై రైతులు చనిపోయిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100, టోల్‌ఫ్రీ నెంబర్ 1912కు కాల్ చేయాలని రైతులకు సూచించారు.

ఈ నెల 31 వరకు ఆపరేషన్ ముస్కాన్



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జూలై 1 నుంచి 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులను గుర్తించేందుకు ఆకస్మిత తనిఖీలు నిర్వహించాలని రెస్క్యూ టీమ్ అధికారులను కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం కలెక్టర్‌లోని సమావేశ మందిరంలో ఆపరేషన్ ముస్కాన్‌పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని హోటళ్లు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు పనిచేసే బాల కార్మికులను గుర్తించి, వారిని పనిలో పెట్టుకున్న వారిపై బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం 2016 ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. గుర్తించిన బాలకార్మికులను బాలల సంరక్షణ కమిటీకి అప్పగించి వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి డి.ఇందిర, అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, అదనపు ఎస్పీ ఎన్.బి.రత్నం, జిల్లా సంక్షేమ అధికారిణి జరీనాబేగం, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శంకరాచారి పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల పరిశీలన

మహబూబ్‌నగర్ అర్బన్ మండలం ఈరన్నపేటలో నవోదయ పాఠశాల ఏర్పాటు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు కలెక్టర్ విజయేందిర బోయి ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈరన్నపేటలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారుల నుంచి పలు వివరాలు తెలుసుకున్నారు. ఎదిర జడ్చర్ల మధ్యలో బోయిన్‌పల్లి శివారులో ట్రిపుల్ ఐటీ కొరకు స్థలాన్ని పరిశీలించారు. ఆర్డీవో నవీన్‌కుమార్, మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ ఘాన్సీరామ్, ఆర్ఐ సుదర్శన్‌రెడ్డి ఉన్నారు.

రాబోవు ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే అధికారం

» మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



బీఆర్ఎస్ నాయకుడు క్యామ మల్లేశంను సన్మానిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్ న్యూటౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రజలు తాము ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేశామా..? అని చింతిస్తున్నారని, రాబోవు ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే అధికామని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీనియర్ నాయకుడు క్యామ మల్లేశంతో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. స్థానిక ఎన్నికల అనంతరం ప్రస్తుతం అమలు చేస్తున్న రెండు పథకాలను కూడా నిలిపివేసేందుకు కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. ఇప్పటికిప్పుడు రాష్ట్రంలో ఏ ఎన్నికలు నిర్వహించినా ప్రజలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. క్యామ మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్‌లో యాదవ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గొర్రెల కాపారులకు గొర్రెల కోసం రూ.3 లక్షలు ఇవ్వాలన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి, జయంతిని అధికారికంగా నిర్వహించేలా కృషి చేసినందుకు గాను క్యామ మల్లేశంను శ్రీనివాస్‌గౌడ్ సత్కరించారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ కొరమోని నర్సింహులు, పట్టణ అధ్యక్షుడు శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్య అందించడమే లక్ష్యం



మొక్కలు నాటిన ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

రాజాపూర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : దేశంలో ప్రతీ విద్యార్థికి మెరుగైన విద్య అందించేందుకు కేంద్రం దృష్టి సారించిందని ఎంపీ డీకే అరుణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ నిధులతో రూ.54 లక్షలతో నిర్మించిన అదనపు గదులను, సైన్స్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డితో కలిసి ప్రారంభించి, మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాకు వచ్చిన నవోదయ పాఠశాలను జడ్చర్ల నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని ఎంపీని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కోరారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఎంఈవో సుధాకర్, ఎంపీడీవో విజయలక్ష్మి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, నరహరి, ఆనంద్, శ్రీధర్‌రెడ్డి, రమేష్, రమణ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

కోయిలకొండ : మండల కేంద్రంలోని ఆది ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ డీకే అరుణ అన్నారు. గురువారం ఆది ఆంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ నాయకులు వెంకట్రామిరెడ్డి, గంగన్న, రాములుగౌడ్, కరుణాకర్ రెడ్డి, పార్థసారతి, రమేష్, శ్రీధర్, వేణు, శ్రీకాంత్, మల్లారెడ్డి, ఆనందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రోస్టర్ విధానంలో రిజర్వేషన్లు అమలు చేయాలి



వీసీలో పాల్గొన్న జడ్పీ సీఈవో, డీపీవో

మహబూబ్‌నగర్ న్యూటౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పరిషత్, డీఆర్డీవో, జిల్లా పంచాయతీరాజ్ లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రోస్ట ర్ విధానంలో రిజర్వేష న్లు అమలు చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిష న్ చైర్మన్ వెంకటయ్య ఆదేశించారు. గురువారం కమిషన్ సభ్యులతో కలిసి అన్ని జిల్లాల జడ్పీ సీఈవోలు, డీపీవోలు, డీఆర్డీవోలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల రిజర్వేషన్‌లో రోస్టర్ విధానం పాటించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను వారికే ఖర్చు చేయాలని, నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీలకు జాబ్‌కార్డులు ఇచ్చి ఎక్కువ పనిదినాలు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ మహిళా సంఘాలను అత్యధికంగా ఏర్పాటు చేసి అధిక మొత్తంలో రుణాలు అందించాలన్నారు. వీసీలో పాల్గొన్న జడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి, డీపీవో పార్థసారథి, డీఆర్డీవో నర్సిములు మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రోస్టర్ విధానాన్ని సక్రమంగా అమలు చేస్తున్నామని, ఎక్కడ సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వీసీలో జడ్పీ డిప్యూటీ సీఈవో ముషాయిదా బేగం తదితరులు పాల్గొన్నారు.